





గురువారం 15-1-2026 | పేజీలు: 16

# 16న జిల్లాకి సీఎం రాక

**సభా ప్రాంగణం, సదర్ మాట్ ప్రాజెక్ట్ ని పరిశీలించిన ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరులు**

**ఖానాపూర్ జనవరి 14 )ప్రజా జ్యోతి )** ఈనెల 16 శుక్రవారం జిల్లాకు రానున్న తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన కార్యక్రమాల్ని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖానాపూర్ శాసనసభ్యులువెడ్మ బొజ్జు పటేల్ మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి మాజీ రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీహరి రావుతో తదితర సంబంధిత అధికారులు బుధవారం పరిశీలించారు నిర్మల్ జిల్లా మామడ మండలం పొన్కల్ గ్రామంలో గోదావరి నదిపై నిర్మించిన సదర్ మాట్ బ్యారేజీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన





అనంతరం నిర్మల్ జిల్లా కేంద్రంలో నీ మినీ ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే సభలో పాల్గొంటారని తెలిపారు. ఇందులోనిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్,ఎస్పీ జానకి షర్మిల, ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్, వివిధ శాఖల అధికారులు, నియోజకవర్గ నాయకులు, తదితరులు పాల్గొని కార్యక్రమాలను సమీక్షించారు



# రాజూరా లో ఘనంగా ముగ్గుల పోటీలు

**సంక్రాంతి వేడుకల్లో ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**ఆనందాలతో మొదలైన సం క్రాంతి పండుగ వేడుకలు**

**విజేతలకు బహుమతులు ప్ర దానం చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**ఎల్లప్పుడూ ఇలాగే కలిసి కట్టు గా ఉండాలి**

6 లో

# సంక్రాంతి పండుగ ప్రత్యేకత!



మంచిర్యాలరూరల్ జనవరి14(ప్రజాజ్యోతి)

సంక్రాంతి పండగ అనేది మన తెలుగు రాష్ట్రాల్లో అత్యంత వైభవంగా జరుపుకునే పంట పండుగ.ప్రతి సంవత్సరం జనవరి నెలలో సూర్యుడు ధనుస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించే రోజున మకర సంక్రాంతిని ప్రజలు పండగ్గా జరుపుకుంటారుఈ రోజు నుంచి ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవుతుందని హిందువుల నమ్మకం.సంక్రాంతి పండుగకు ఖగోళ,ఆధ్యాత్మిక,సామాజిక ప్రాముఖ్యత ఉంది.సూర్యుడు ఉత్తర దిశగా ప్రయాణించడం వల్ల ఈ కాలం శు భప్రదంగా ప్రజలు భావిస్తారు.అందువల్ల సూర్యుడిని ఆరాధించి,అర్ఘ్యాలు సమర్పిస్తారు. ఆరోగ్యం, సంపద,శుభం కలగాలని ఆ భగవంతుణ్ని కోరుకుంటారు. సంక్రాంతి ప్రధానంగా రైతుల పండుగ.రైతులు

మిగతా 2లో

# సమాజం లో పత్రికలకు విశిష్ట స్థానం ఉన్నది

- ఐఎన్‌టీయూసీ సెక్రటరీ తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్
- ప్రజలకోసం ఈ పత్రిక ఎంతగానో ఉపయోగ పడుతున్నదని ప్రశంశ
- " ప్రజా జ్యోతి " పత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**మంచిర్యాల, 14, జనవరి ( ప్రజా జ్యోతి ):** సమాజం లో పత్రికలకు విశిష్ట స్థానం ఉన్నదని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్ అన్నారు . సెక్రటరీ జనరల్, ఐఎన్‌టీయూసీ మరియు తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి.జనక్ ప్రసాద్ ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజా జ్యోతి వార్తాపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఐఎన్‌టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు తో కలిసి మంచిర్యాల ఐఎన్‌టీయూసీ కార్యాలయం లో బుధవారం ఘనంగా ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో పత్రిక ఆర్సి ఇంచార్జి రిపోర్టర్ రాళ్ల బండి రాజన్న పాల్గొన్నారు . ఈ సందర్భంగా బి. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ , " ప్రతి అక్షరం – ప్రజల కోసం " అంటూ " ప్రజా జ్యోతి " పత్రిక సమాజానికి ఉపయోగపడుతూ ముందుకు వెళ్ళడం శుభ పరిణామమని కొనియాడారు . ప్రజలను చైతన్యం చేయడంలో ఈ పత్రిక ఇక ముందు కూడా ఉండాలని అన్నారు . సింగరేణి సంస్థలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి సంక్షేమం, సంస్థ భవిష్యత్తు, ప్రస్తుత పరిస్థితులు వంటి అంశాలపై లోతైన అవగాహన కలిగిన రాళ్లబండి రాజన్న, ప్రజా జ్యోతి పత్రిక ద్వారా కార్మికులను చైతన్యపరుస్తూ, సింగరేణి యాజమాన్య సంస్కరణలను కార్మికులకు తెలియజేస్తూ, ట్రేడ్ యూనియన్ శ్రేణులను సమన్వయం చేస్తూ, కార్మికులకు--ప్రజలకు--సంస్థకు ఉపయోగపడే వార్త కథనాలను నిరంతరంగా రాయడం . ప్రజా జ్యోతి యాజమాన్యం కూడా కార్మికుల, ప్రజల పట్ల బాధ్యతగా ప్రచురించి సేవలందిస్తున్నదుకు ఆయన అభినందనలు తెలిపారు .. పత్రికల ద్వారానే సమాజంలో అవారేన్సు పెరిగి ప్రజలు సుఖ శాంతులతో ఉండ టానకి వారధిగా పత్రికలని అన్నారు . ప్రజా జ్యోతి పత్రిక ద్వార సమాజానికి తద్వారా ప్రజలకు,సింగరేణి కార్మికులకు సహకారంతో పాటు ఎంతో మేలు కలుగుతున్నదని అన్నారు. ఈ సందర్భంగా పత్రికా యాజమాన్యానికి , విలేఖరులకు భోగి,సంక్రాంతి ,నూత సవత్సర శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్యులు పాల్గొన్నారు.

## ముగిసిన 26వ పెందోర్ జంగు పటేల్ స్మారక కబడ్డీ క్రీడోత్సవాలు



**కెరమేరి జనవరి 14, ప్రజా జ్యోతి:** కెరమెరి: మండలంలోని చిన్న సాకడ (శ్యాంరావుగూడ) గ్రామంలో బుధవారం స్వర్గీయ శ్రీ పెందోర్ జంగు పటేల్ స్మారక 26వ కబడ్డీ క్రీడోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ టోర్నీలో మొత్తం 40 జట్లు పాల్గొని క్రీడా ప్రదర్శనలో ఆసక్తికరమైన పోరాటాలను అందించాయి. ఫైనల్‌లో నిషాని ఏ జట్టు విజేతగా నిలిచింది. రెండవ స్థానంలో సూర్దపూర్ జట్టు, మూడవ స్థానంలో నిషాని బి జట్టు ఉన్నాయి. విజేతలకు మొదటి బహుమతి రూ. 7,777, రెండవ బహుమతి రూ. 4,444, మూడవ బహుమతి రూ. 2,222 అందజేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మోతిరాం, సర్పంచులు పెందోర్ ఆనందరావు, తుంరం లచ్చు, కుద్మేత కొద్దు, కుంరం అంబరావ్, ఆత్రం లక్ష్మణ్, చోలే నాగ్ నాథ్, చౌదరి బుచ్చన్న, మాజీ సర్పంచులు పెందోర్ జలపతిరావు, తొడసం జగన్నాథ్, కుద్మేత సోము, కుమురం నాగేశ్వర్, ధనోర ఉప సర్పంచ్ సయ్యద్ రిజ్వాన్, కెరమెరి గ్రామ డాక్టర్ రియాన్, నాయకులు సేద్మకి తుకారాం, భరత్, రాము, పూసం భీంరావు, సంజీవ్, దందు, అంబాజీ నాయక్, షేక్ యునుష్, కొట్రాంగ్ తిరుపతి, అర్జున్, రవీందర్, ప్రకాష్, బసిర్, ధర్మ, భగవంతరావు, గ్రామ పటేల్ దంభిరావు, పెందోర్ మాణిక్ రావు ఏఎస్సై, నిర్వాహకులు శ్రీనివాస్, వినేష్, శంకర్, రాందాష్, సోము, భుజంగ్, రాంశావ్, సాగర్, సురేష్ మరియు ఓం జై శ్రీ బాబా యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి నా లక్ష్యం: బాపూజీ

**ఆసిఫాబాద్, జనవరి 14 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండలంలోని సరండి గ్రామపంచాయతీ సర్పంచ్ మొహార్లే బాపూజీ భోగి,సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాభివృద్ధి తన లక్ష్యమని అన్నారు. గ్రామపంచాయతీ ఏలాంటి సమస్యలు తలెత్తిన ముందుగా తన దృష్టికి తీసుకుని రావాలని కోరారు. గ్రామపంచాయతీ ప్రజలందరూ తన కుటుంబ సభ్యులని తెలిపారు. ఏఒక్కరికి సమస్య ఎదురయిన అది గ్రామపంచాయతీ సమస్య అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామపంచాయతీ యూత్ కొందరిలో భోగి, సంక్రాంతి, మహా శివరాత్రి,గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలతో అందరి మన్ననలను పొందారు. ఇంతవరకు ఎవరు ఆకట్టు కోని విదంగా తాను ఫ్లెక్సీలో యూత్ ని అబ్బురపరిచే రీతిలో సర్పంచ్ ఉందా తనాన్ని చాటి చెప్పారని సరండి గ్రామపంచాయతీ యువత హర్షం వ్యక్తం చేశారు. మునుముందు గ్రామపంచాయతీ అభివృద్ధి సైతం అందరినీ ఆకట్టు కునేలా చేయాలని పలువురు గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.ఇప్పటికే గెలిచిన నాటినుంచి



గ్రామపంచాయతీ డ్రైనేజ్ మురికి కాలువలను,ఇతర చేతి పంపు బోరింగ్ లను బాగు చేస్తున్నారని స్థానికులు తెలిపారు.డ్రైనేజీ మురికి కాలువలను నిరంతరం క్లిన్ చేస్తున్నట్లు పలు కాలనీ వాసులు పేర్కొన్నారు. ఆదినుంచే నూతన సర్పంచ్ సమానత్వాన్ని, అభివృద్ధికి చూపించడంతో గ్రామాభివృద్ధి ఐదేళ్ల పాలలో గ్రామపంచాయతీ మరింతగా అభివృద్ధి పథంలో ఉంటుందని గ్రామస్తులు భావిస్తున్నారు. ఆదిలో మట్టుకు నూతన సర్పంచ్ గ్రామాభివృద్ధి, యువతను,గ్రామస్థుల మన్ననలను పొందుతున్నారని గ్రామపంచాయతీలో కదలాడుతూతున్న నూతన సర్పంచ్ మానవతా దృక్పథం.



# తెలంగాణ దళిత యువ జన సంగం క్యాలెండర్ ఆవిష్కరణ

**కాగజ్‌నగర్ రూరల్: జనవరి14 (ప్రజా జ్యోతి):** తెలంగాణ దళిత యువ జన సంగం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను కాగజ్‌నగర్ పట్టణంలోని స్థానిక విజేత హాస్పిటల్‌లో డాక్టర్ విద్యాసాగర్ శనివారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ దళిత యువత విద్య, ఉపాధి, సామాజిక చైతన్యంతో ముందుకు సాగాలని సూచించారు. సంఘటితంగా పనిచేస్తే సమాజంలో దళితుల హక్కుల సాధన మరింత బలోపేతమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత యువ జన సంగం వ్యవస్థాపక అధ్యక్షులు ఈర్ల సునీల్, కార్యదర్శి కుంటాల నారాయణతో పాటు జంగంపల్లి లక్ష్మయ్య, నాతరీ సురేందర్, జాడి మోతీరామ్, మామిడాల మధునయ్య, చిప్పకుర్తి దేవిదాస్, గొల్లపల్లి రవి, గోగర్ల రమేష్, అయిల్ల శంకర్, అంతడుపుల రాజ్‌కుమార్, షార్ట్ ఫిల్మ్ దర్శకుడు మిట్టపల్లి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. సంఘ కార్యకలాపాలను మరింత విస్తృతంగా చేపట్టి దళిత యువత అభివృద్ధికి కృషి చేస్తామని నాయకులు తెలిపారు.

# యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి: కెరమెరి ఎస్సై





**కెరమెరి జనవరి 14 ప్రజా జ్యోతి:** యువత చదువుతో పాటు క్రీడల్లోనూ ముందంజ తీసుకోవాలని కెరమెరి ఎస్సై మధుకర్ అన్నారు. బుధవారం, మండలంలోని చిన్న సాకడ (శ్యాంరావుగూడ) గ్రామంలో జరిగిన స్వర్గీయ శ్రీ పెందోర్ జంగు పటేల్ స్మారక కబడ్డీ క్రీడోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గారు ముందుగా క్రీడాకారులతో పరిచయం పొందిన తర్వాత పోటీలను ప్రారంభించారు. నిర్వహణ కమిటీ వారు ఎస్సై గారిని శాలువాతో సన్మానించి గౌరవించారు. ఎంపీపీ పెందోర్ మోతిరాం, కెరమెరి సర్పంచ్ పెందోర్ ఆనందరావు, సాకడ సర్పంచ్ తుంరం లచ్చు, మోడీ సర్పంచ్ లక్ష్మణ్, అలాగే నిర్వాహకులు శ్రీనివాస్, వినేష్, తుకారాం తదితరులు.

# అంగరంగ వైభవంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు





**సారంగాపూర్, జనవరి 14,ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త అల్లోల మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జెండాగల్లి కాలనీ లో సక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు.మహిళాలు, చిన్నారిలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నరు.నిర్మల్ నుండి ఉపాధ్యాయులు మాధవి,రేణుక న్యాయ నిర్ణీతగా వ్యవహరించారు. మొదటి బహుమతి పైడిమర్రి నందిని,రెండవ బహుమతి బాలే జ్యోతి,మూడవ బహుమతి గుద్దేటి మౌనిక లని విజేతలుగా ప్రకటించారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త అల్లోల మురళీధర్ రెడ్డి చేతులమీదుగా మొదటి బహుమతి రూ.5 వేలు రూ.3 వేలు ,రూ.2 వేలు బహుమతులతో పాటు ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రంలో గ్రామ సర్పంచ్ కునేరు భూమన్న,మాజీ డీసీఎంఎస్ చైర్మన్ నారాయణ రెడ్డి,మాజీ ఎంపీపీ అట్లా మహిపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భోల్లోజి నర్సయ్య, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు దశరథ రాజేశ్వర్,నాయకులు పోతారెడ్డి నర్సారెడ్డి, డీలర్ నారాయణ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సామల పద్మ వీరయ్య, వదిలి పోచమ్మ దేవాలయం మాజీ చైర్మన్ మాధవరావ్, రిటైర్డ్ టీచర్ జగదీష్, అడెల్లి గ్రామ మాజీ సర్పంచ్ సుచరిత రాజేశ్వర్, మాజీ ఉపసర్పంచ్ రమణ,ఏకిలేరు పోతన్న, మల్లేష్, మక్కాయ్ రాజు,కూనపులి గంగాధర్, నర్సయ్య నర్సగౌడ్,గ్రామ వార్డు సభ్యులు, జెండా గల్లీ కమిటీ ,నవయుగ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గృహజ్యోతి పథకం ఆర్హుల ప త్రాలు జారీ



**సిరికొండ, జనవరి 14, (ప్రజా జ్యోతి):** సిరికొండ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా ఇ చ్చిన మాటకు కట్టుబడి పేద ప్రజలకు, బడుగు బలహీన వర్గాల కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు కరెంట్ ఫ్రీ లభించే అర్హులైన ల బ్ధి దారులకు పత్రాలు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్ర మంలో సిరికొండ సర్పంచ్ బొ డ్డు దత్తాత్రీ ఉప సర్పంచ్ తోక ల రాజు వార్డు సభ్యులు షేక్ ఇమామ్, కాబ్బే రామారావు ఆ ధ్వర్యంలో గ్రామ పంచాయతీ ముందర లబ్ధిదారులకు బాండ్ పేపర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొడ్డు ద త్తాత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల కోసం ఆలోచించే పార్టీ అని అన్నారు. పేదలకు సన్న బియ్యం, మహి ళలకు ఉచిత బస్సు ప్రయా ణం, రూ 500 కే గ్యాస్ సిలిం డర్, రైతులకు రూ 2 లక్షల రు ణ మాఫీ, రైతులకు రైతు భరో సా, పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు, నిరుద్యోగులకు 65 వేల ఉద్యోగాల నియామక పత్రాలు అందించిన ఘనత కాంగ్రెస్ పా ర్టీ దేనాని తెలిపారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ బొడ్డు దత్తా త్రీ, ఉప సర్పంచ్ తోకల రాజు, పాలకవర్గం సభ్యులు షేక్ ఇ మామ్, కాస్బే రామారావు,జేల్ల భూమన్న,ఎల్లయ్య, మున్వర్, జావుల్, సుర్య నారాయణ, హఫీజ్, శంకర్ మహేష్ జావు ల్, ఫిరోజ్, గొర్ల రాజు, అత్తర్, సద్దాం, బత్తుల రాజేశ్వర్, సూ ర్య వంశం కాంతారావు, ముఖి మ్ పాషా, గ్రామస్తులు తదిత రులు పాల్గొన్నారు.

# నాగోబా జాతర సందర్భం గా 22న విద్యాసంస్థలకు సెలవు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఇంద్రవెల్లి, జనవరి 14, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గ్రామంలో నిర్వహించే చారిత్రాత్మక నాగో బా జాతర ప్రజా ధర్బార్ ను పురస్కరించుకుని, జనవరి 22, (గురువారం)న జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు స్థానిక సెలవు ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం ఉత్తర్వు లు జారీ చేశారు. ఆదివాసీల ఆరాధ్యదైవం, ఆసియాలోనే రెండవ అతిపెద్ద గిరిజన జాత ర సందర్భంగా,మెస్రం వంశీ యుల విజ్ఞప్తి మేరకు, జాతర విశిష్టతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు కలె క్టర్ తెలిపారు. ఈ నెల 22 (గు రువారం)న జిల్లాలోని అన్ని ప్ర భుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలకు సెలవు ఉంటుం దనీ, ఈ సెలవుకు బదులుగా, 14.03.2026 (మార్చి రెండవ శనివారం) రోజున జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు పని చే యాల్సి ఉంటుందనీ సూచిం చారు.



## శ్రీ వీరాంజనేయ శివ సాయి ఆలయ వార్షికోత్సవానికి మాజీమంత్రి ఐకే రెడ్డికి ఆహ్వానం

**ఖానాపూర్ జనవరి 14 (ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ పట్టణంలోని శ్రీ వీరాంజనేయ శివ సాయి సమాజ్ 29 వ వార్షికోత్సవ జాతర కార్యక్రమానికి దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డికి ఆలయ కమిటీ ఆహ్వానించింది మంత్రిగా ఖానాపూర్ తో పాటు ఆలయానికి అందించిన సేవలను గుర్తుచేసి అత్యంత వైభవంగా ప్రతి ఏటా జరిగే బాబా వార్షికోత్సవానికి రావలసిందిగామంత్రి ఇంటికి వెళ్లి కమిటీ ఆహ్వానించారు ఇందులో కమిటీ అధ్యక్షులు కొక్కుల ప్రదీప్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్ మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ కరిపే శ్రీనివాస్ ఆలయ కమిటీ సభ్యులు కారంగుల సుమన్ తోట సుమిత్ పరంకుశం శ్రీనివాస్ గోడ పురం సందీప్ గుగ్గిళ్ళ రాజేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు

# ఎస్సీ సెల్ కమిటీ జిల్లా చైర్మన్ గా అంజయ్య

**సన్మానించిన డిసిసి అధ్యక్షులు - నరేష్ జాదవ్**



**నేరడిగొండ జనవరి 14(ప్రజాజ్యోతి ):** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అట్రాసిటీ కమిటీ జిల్లా చైర్మన్ గా అంజయ్యని నియమించబడిన సందర్భంగా వారికి శు భాకాంక్షలు తెలుపుతూ, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్ మాట్లాడుతూ, అనగారిన వర్గాల కోసం పార్టీ తరఫున అండగా నిలబడి వారి అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య జిల్లా చర్మకారుల సంఘం అధ్యక్షులు బిక్కి గంగన్న మరియు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి షేక్ సాకీర్ మాజీ ఎంపీటీసీ షేక్ బాయ్ పోచన్న రామచందర్ మరియు బోథ్ నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షులు గుడాల అనీష్ పాల్గొన్నారు.

# పట్టణంలో మత్తు పదార్థాలపై నార్కోటిక్ జాగిలంతో ప్రత్యేక తనిఖీలు



**ఆదిలాబాద్ టౌన్, జనవరి 14, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టణ పోలీసు ల ఆధ్వర్యంలో నార్కోటిక్ జా గిలం “రోమా”తో కలిసి మత్తు పదార్థాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా శాంతినగర్, బొక్కల గూడ కల్లు కాంపౌండ్లు, గౌర మ్మబట్టి, కుమ్మరి వాడ ప్రాంతా ల్లో గంజాయి తదితర మాదక ద్రవ్యాల కోసం తనిఖీ చేపట్టా రు. అదేవిధంగా గాంధీ పార్క్, ఏరోడ్రం ప్రాంతం, సాత్నాల బ స్టాండ్ పరిసరాలు, హొటళ్లలో కూడా మత్తు పదార్థాలపై ప్ర త్యేక తనిఖీలు నిర్వహించారు. ప్రజల భద్రత కోసం ఇలాంటి తనిఖీలు కొనసాగించనున్నట్లు పోలీసులు తెలిపారు.




# చైనా మాంజా విక్రయిస్తున్న ఒకరిపై కేసు

**8000 విలువగల చైనా మాం జా స్వాధీనం**

**ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు**

**టూ టౌన్ ఇన్చార్జి సీఐ బి సునీ ల్ కుమార్**

**ఆదిలాబాద్ టౌన్, జనవరి 14, (ప్రజా జ్యోతి):** చైనా మాంజా విక్రయిస్తున్న ఒకరిపై కేసు నమోదు చేసిన ట్లు ఆదిలాబాద్ టూ టౌన్ ఇ న్చార్జ్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కు మార్ తెలిపారు. ఆదిలాఅబశ్రీశ్రీబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లోని తాంసి బస్టాండ్ ఏరియా వద్ద అబ్దుల్ రషీద్ అనే వ్యక్తి వద్ద దాదాపు 8,000 విలువ చేసే రెండు చైనా మంజ చరకా లు, 14 ప్యాకెట్ల చైనా మాంజ లభ్యమైనట్టు అతనిపై టూ టౌ న్ పోలీస్ స్టేషన్ లో కేసు న మోదు చేసినట్టు తెలిపారు. చైనా మాంజ వల్ల పక్షులకు ప్ర జలకు ప్రాణహాని గాయాల పా లయ్యే అవకాశాలు ఉన్నందు న ప్రజలు చైనామాంజాను విని యోగించవద్దని సూచించారు.

# పతంగుల పంపిణీ



**బోథ్, జనవరి 14 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని మైసమ్మ గల్లీలో ఈరోజు కాలనీ పిల్లలకు బిట్లింగ్ ఉమా గిరీష్ పతంగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ అన్నపూర్ణ మహేందర్, బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన ఒర్వడిని సృష్టించిన 12 వ వార్డు సభ్యులు బిట్లింగ్ ఉమాగిరీష్ ని అభినందించారు. ఈ కార్యక్రమాన్ని చూసిన ప్రతి ఒక్కరు పతంగుల పండుగ ను గుర్తింపు తెచ్చే విధంగా చూడాలని బోథ్ ప్రజలకు యువతి యువలకు మకర సంక్రాతి శుభాకాంక్షలు తెలియా జేస్తూ. ఈ సంవత్సరంలో పేదవారు రైతులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని . కష్టానష్టాలను ఎదుర్కోవాలని సుఖవంతమైన జీవితాన్ని పొందాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ. కార్యక్రమంలో 13 వార్డు సభ్యులు సోలాంకి గిరిజబాయి యువకులు. సాయికిరణ్.. నోముల వినోద్ రెడ్డి.శంకర్.. తేజ.. హర్ష.. శివ తేజ.. మహిళలు ఉన్నారు

# బిజెపి జిల్లా ప్రధాన కార్యద ర్శిగా మాధవరావు ఆమ్టే



**ఇచ్చోడ, జనవరి 14,( ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ ఆది లాబాద్ జిల్లా ప్రధాన కార్యద ర్శిగా మాధవరావు ఆమ్టే నియ మితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్ బుధవారం ప్రకటించారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా కమిటీలో ము గ్గురు ప్రధాన కార్యదర్శుల ను నియమించగా అందులో ఇ చ్చోడ మండలం అడేగామ (బి) గ్రామానికి చెందిన మాధ వరావు ఆమ్టే కూడా ఒకరు గా నిలిచారు. మాధవరావు ఆమ్టే గతంలో ఉమ్మడి జిల్లాలో, రా ష్ట్రంలో పలు పార్టీ పద వుల ను కూడా చేపట్టారు.

# వేసవిలో నిరంతర త్రాగునీటి సరఫరాకు ప్రణాళికలు రూ పొందించాలి



**ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్**



చూ**ఉట్నూర్,జనవరి 13, (ప్రజా జ్యోతి):** రానున్న వేసవికాలంలో ప్రతి ఇంటికి నిరంతరం త్రాగునీటిని అందించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అన్నారు. మంగళవారం ఉట్నూర్ లోని ప్రాజెక్టు అధికారి చాంబర్ లో మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, గ్రా మీణ నీటిపారుదల శాఖ అధి కారులు, విద్యుత్ డి.ఈ., ఎ. ఈ.లు, ఉట్నూర్ మండల కేం ద్రంలోని పంచాయితీ కార్యద ర్శులు, హ్యాబిటేషన్ల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లతో నీటి సమస్య, గ్రామ పరిశుభ్రత, అంతర్గత రహదారుల మర మ్మతులు, విద్యుత్ సమస్య లపై సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రా జెక్టు అధికారి మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో నీటి స మస్యలను గుర్తించి వేసవిలో ప్రజలకు త్రాగునీరు అందు బా టులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వి ద్యుత్ సరఫరాలో అంతరా యం, సంబంధిత సమస్యలను గుర్తించి వెంటనే మరమ్మత్తు చ ర్యలు చేపట్టాలని, వినియోగ దారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసే విధంగా అధికా రులు పర్యవేక్షించాలని తెలి పారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేప ట్టాలని, గ్రామాలలోని అంత ర్గత రహదారులు, మురుగు కాలువలు, నివాస ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చ ర్యలు తీసుకోవాలని పంచా యతీ కార్యదర్శులను ఆదేశిం చారు. పివిటిజి గ్రామాలలో అ వసరమయ్యే బోర్ వెల్ మం జూరు అయ్యే విధంగా చూస్తా మని తెలిపారు. దెబ్బతిన్న గ్రా మపంచాయతీ రహదారుల మరమ్మత్తులను చేపట్టాలని శాఖ అధికారులకు తెలిపారు. గ్రామాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవ సరమైన చర్యలు చేపట్టాలని అధికారు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారు లు తదితరులు పా ల్గొన్నారు.

# మకర జ్యోతి దర్శనం మహాభాగ్యం

**అయ్యప్ప ఆలయంలో ఎమ్మె ల్యే దంపతుల పూజలు**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 14, (ప్రజా జ్యోతి):** శ్రీ అయ్యప్ప స్వామి సాక్షాత్ మకర జ్యోతి రూపంలో దర్శ నం ఇవ్వడం, ఆ మకర జ్యోతి ని మనం దర్శించుకోవడం మ హా భాగ్యమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అ న్నారు. అయ్యప్ప దీక్ష భక్తుల కోసం దర్శనమిచ్చే మకర జ్యో తి దర్శనాన్ని అయ్యప్ప స్వా మి ఆలయంలో ఎమ్మెల్యే బుధ వారం తిలకించారు. ముందు గా ఎమ్మెల్యే దంపతులు అ య్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించా రు. అనంతరం ప్రత్యేకంగా ఏ ర్పాటు చేసిన స్క్రీన్ లో శబరి మలలో దర్శనమిచ్చే మకర జ్యోతిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ



అయ్యప్ప దీక్ష అంటే ఎంతో కఠోరమైన దీక్ష అని పే ర్కొన్నారు. అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలు ప్రజలపై ఉం డాలని వేడుకున్నామన్నారు.

# బీజేపీ కి ఓటు వేస్తేనే సమస్యల పరిష్కారం

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 14, (ప్రజా జ్యోతి):** బీజేపీ కి ఓటేస్తే నే సమస్యలు పరిష్కారం అవుతాయని, ప్రజ లకు మంచి జరుగుతోందని చె ప్పడానికి ఆదిలాబాద్ లో ప లు సమస్యల పరిష్కారామే ఉ దాహరణలు అని ఎమ్మెల్యే పా యల్ శంకర్ అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఆదిలాబాద్ ప్రజలు ఎ దురు చూస్తున్న రైల్వే ఓవర్ బ్రి డ్జ్, అండర్ బ్రిడ్జి నిర్మాణం, ప ట్టణంలో తోపుడు బండ్ల తొల గింపుతో పాటు కచ్ కంటి గ్రా మానికి కి వెళ్లే దారిలో ఉన్న స్లాటర్ హౌస్ తొలగింపు కార్య క్రమాలే దీనికి నిదర్శనమని అ న్నారు. ఆదిలాబాద్ పట్టణ ప్ర జలు గత కొన్నేళ్లుగా స్లాటర్ హౌస్ దుర్వాసన తో ఇబ్బంది పడుతున్న సమస్య పరిష్కారా నికి బుధవారం స్లాటర్ హౌస్ తొలగింపు కార్యక్రమాన్ని ఎమ్మె ల్యే దగ్గరుండి చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా స్లాటర్ హౌస్ తొలగిం పు కోసం గతంలో ఉన్న కాంగ్రె స్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే లను, మున్సిపల్ చైర్మన్ లను స్థానిక ప్రజలు ఎన్నిసార్లు విన్నవించి నా సమస్య పరిష్కారం కాలేద న్నారు. కానీ బీజేపీ ఎమ్మెల్యే ను గెలిపించినందుకు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈ స్లాట ర్ హౌస్ తొలగింపు కార్యక్రమా న్ని చేపట్టడం జరిగిందన్నారు. అన్ని శాఖల అధికారుల సమ న్వయంతో ఈ సమస్యకు పరి ష్కార మార్గం చూపెట్టడం జరి గిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు దయాకర్, చారి, రాము, ధోని జ్యోతి, నరేష్, కృష్ణ, మున్సిప ల్ అధికారులు ఉన్నారు.



# అసైన్డ్ భూములపై నకిలీ పత్రాలతో మోసం

**ప్రధాన నిందితులలో ఒక నింది తుడు అరెస్ట్**

**ఈ కేసులో పరారీలో ఉన్న నిం ది తుల కోసం గాలింపు**

**మావల సీఐ కర్ర స్వామి**

**శాఖలో ఉన్న లోసుగుల ఆధా రంగా, రెవెన్యూ శాఖలో కాం టాక్ట్ ఉద్యోగి గా పనిచేసి, అసై న్డ్ భూమికి కబ్జా ప్రయత్నం చే సిన నిందితుడు**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 14, (ప్రజా జ్యోతి):** నిందితుడుధారావత్ ప్రవీణ్, (ఒకప్పుటి తాసిల్దార్ కార్యాలయంలో కాంట్రాక్టు టైపిస్టు)మావల గ్రామ పరిధిలోని సర్వే నెం. 181/8 లో ఉన్న ప్రభుత్వ (అసైన్డ్) భూమిని నకిలీ పత్రా లతో తమదని చూపించి మో సం చేసిన ఘటనలో ఒక నింది తుడిని పోలీసులు అరెస్ట్ చేశా రు.ఈ కేసు మావల గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి సెతి ర మాదేవి (67) ఫిర్యాదు మేరకు నమోదు చేశారు. ఆమెకు చెం దిన సుమారు 3 ఎకరాల భూ మిలో కొంతమంది అక్రమంగా చొరబడి భయభ్రాంతులకు గు రి చేస్తూ నిర్మాణ పనులు చేప ట్టేందుకు ప్రయత్నించారని ఫి ర్యాదులో పేర్కొన్నారు. కేసు వి చారణలో, నిందితులు ఈ భూ మి ప్రభుత్వానికి చెందిన అసై న్డ్ (సర్కారీ/పోరంబోకు) భూ మి అయినప్పటికీ, నకిలీ పత్రా లు తయారు చేసి జీపీఏలు, అమ్మకపు ఒప్పందాలు నమో దు చేసి ప్రజలను మోసం చేసి నట్లు పోలీసులు గుర్తించారు. ఈ భూమిని చిన్న చిన్న ప్లాట్లు గా చూపిస్తూ ఇతరులకు విక్ర యించేందుకు ప్రయత్నించిన ట్లు తేలింది.ప్రధాన నిందితుల్లో ఒకరైన




దరవత్ ప్రవీణ్ కుమా ర్ (ఎ2) గతంలో తహసీల్దార్ కార్యాలయంలో కాంట్రాక్ట్ టైపి స్టుగా పని చేయడంతో రెవె న్యూ ప్రక్రియలపై అవగాహన కలిగి ఉండి ఈ మోసానికి పా ల్పడ్డట్లు విచారణలో వెల్లడైం ది.జనవరి 13, 2026 నాడు ప్ర త్యేక పోలీసు బృందం హైదరా బాద్ లోని పోచారం ప్రాంతం లో అతడిని అరెస్ట్ చేశారు. అ తని వద్ద నుంచి ఒక ఆపిల్ మొబైల్ ఫోన్ స్వాధీనం చేసు కొని, అందులో నకిలీ పత్రాలఅబశ్రీశ్రీ కు సంబంధించిన డిజిటల్ ఆ ధారాలు గుర్తించారు. ఈ కేసు లో మరో నిందితుడు దుర్వ నాగేశ్ (ఎ1) ఇప్పటికే జ్యుడీ షియల్ కస్టడీలో ఉన్నాడు. మి గిలిన 10 మంది పరారీలో ఉ న్న నిందితులను పట్టుకునేం దుకు ప్రత్యేక చర్యలు చేప ట్టామని పోలీసులు తెలిపారు. ఈ కేసులో నిందితులపై చీటిం గ్, నకిలీ పత్రాల తయారీ, నకి లీ పత్రాల వినియోగం, అక్రమ ప్రవేశం వంటి కఠిన సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.ప్రజలు ఎవరైనా భూములు కొనుగోలు చేసే ముందు, ఆ భూమి అసైన్డ్ భూమి కాదా అని రెవెన్యూ రి కార్డులు తప్పకుండా పరిశీ లిం చాలని మావల పోలీసులు సూచించారు. ప్రభుత్వ భూ ములపై నకిలీ పత్రాలు తయా రు చేస్తే లేదా అక్రమంగా ఆక్ర మిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మొట్టమొదటి సదర్ మాట్ ప్రాంతానికి న్యాయం చేయాలి

**సిఎం ను కోరుతున్న ఖానాపూర్ పాత తాలూకా రైతంగం**

**రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే సదర్ మాట్ బ్యారేజ్ ప్రారంభోత్సవం**

**ఖానాపూర్ జనవరి 14 (ప్రజా జ్యోతి ) :** గత శతాబ్దాల కాలం క్రితం అప్పటి ఇంజనీరింగ్ అధికారులు నిజాం ప్రభుత్వ హాయంలోని 1891 -92 ప్రాంతంలో అప్పటి ఇంజనీర్ ఖానాపూర్ పాత తాలూకా ఖానాపూర్ కడెంతోపాటు ప్రస్తుతం ఖానాపూర్ కడెం పెంబి దసరాబాదు మండలాలుగా ఏర్పడిన ఈ ప్రాంత రైతాంగానికి న్యాయం చేయాలనె మాట రైతాంగం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నారు 1972లో నిర్మల్ ప్రాంత నాయకులు దివంగత ఇరిగేషన్ శాఖ మాత్యులు పి నర్సారెడ్డి హయంలో అభివృద్ధి జరిగింది తదుపరి 32 గండ్లు పడితే మొట్టమొదటి ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దివంగత కల్వకుంట్ల డాక్టర్ జగన్నాథరావు రాత్రింబవళ్లు కష్టించి పుడిచి వేశారు తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సదర్ మాట్ బ్యారేజీ నిర్మాణానికి సంకల్పం కలిగింది అప్పటికే నిధుల మంజూరు కి సుముఖమైన? పరిస్థితుల ప్రభావంతో ఆలస్యంతో తిరిగి తెలంగాణ ఉద్యమం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తో ముఖ్యమంత్రి అయిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయంలో 2017లో అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు మంత్రుల సమక్షంలో ఖానాపూర్ పాత తాలూకా ఖానాపూర్ మండల సమీపం మేడం పెల్లి గ్రామ శివారులోని గోదావరి నదిపై అడ్డుకట్ట వేసి సస్యశ్యామలంగా సదర్ కా మాటంటూ నైజాం ప్రభుత్వం నిర్మించిన కాలక్రమేనా సదర్మాట్ గా మారి ఈ ప్రాంత ప్రజలకు సస్యశ్యామలంగా రెండు పంటలకు సాగునీరు అందించిన ఘనత ఉంది అయితే బ్యారేజీ నిర్మాణానికి నాయకుల పాపమా రైతుల శాపమా ఈ ప్రాంతాల నుంచి తరలించి పొనకల్ గ్రామంలోని గోదావరి నది సమీపా న 620 కోట్లతో నిర్మాణం పనులు ప్రారంభించి,అప్పటి ముఖ్యమంత్రి సదర్ మాట్ కాలువగల ప్రాంతం ఖానాపూర్ తాలూకాకు అన్యాయం జరగదు



ప్రత్యేకంగా ఏడు కిలోమీటర్ల కాలువ నిర్మించి సమృద్ధిగా రెండు పంటలు పండేందుకు రైతాంగానికి నీరు కల్పిస్తామని హామీ ఇచ్చారు తిరిగి గడచిన ఎన్నికల్లో సదర్ మాట్ పై అవగాహన ఉంది రైతుల కన్యాయం జరగదు 7 కిలోమీటర్ల కాలువ నిర్మిస్తామని ఎన్నికల ప్రచార సభలో సైతం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ హామీని ఇప్పటికీ ఈ ప్రాంత ప్రజలు మర్చిపోవడం లేదు. కాలం మారింది ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది సంవత్సరాలు గడిచింది కానీ ఈ ప్రాంత రైతాంగానికి ఏడు కిలోమీటర్ల కెనాల్ కు మాత్రం శ్రీకారం చుట్టలేదు ప్రస్తుతం ఈనెల 16 శుక్రవారం రోజు పూర్తిస్థాయిలో నిర్మాణం జరిగిన ఖానాపూర్ నియోజకవర్గంలో జరిగే నిర్మాణాన్ని తరలి నిర్మల్ నియోజకవర్గంలోని మామడ మండలం పొన్ కల్ ప్రాంతంలో నిర్మాణం పూర్తి చేయడం దీనికి రేపు సీఎం రావడం ప్రారంభోత్సవం జరగడం సంతోషకరం.అయితే ఖానాపూర్ పాత తాలూకా రైతాంగానికి పూర్తిస్థాయిలో రెండు పంటలకు నీరందా లంటే ఏడు కిలోమీటర్ల ప్రత్యేక కాలువే నిర్ధారించిన అధికారులు ప్రస్తుతం 7 కిలోమీటర్ల నిర్మాణం అవసరం లేదు సదర్ మాట్ ఎగువ దిగువ ప్రాంతంలోని ఎత్తైన బండలను కట్టడాలను కాల్వ మధ్యలో గల చెట్లను తొలగిస్తే నీరు పాత సదర్ మాట్ కు చేరుతుందనిఇటీవల ప్రకటించడం గమనార్హం. అయితే ప్రత్యేక కాలువ నిర్మాణం లేకుండా పూర్తిస్థాయిలో నీరు చేరుతుందంటే సంతోషకరమైన కానీ ఈ ప్రాంతంపై దృష్టి సారిస్తారా లేదా అన్నది రైతాంగాల్లో పలు అనుమానాలను రేకెత్తిస్తుంది

# బిజెపి జిల్లా కార్యవర్గం ఖరారు

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 14, (ప్రజా జ్యోతి):** అదిలాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ పూర్తి కార్యవర్గం ను ఖరారు చేశారు. ఆరుగురు ఉపాధ్యక్షులు, ఆరుగురు కా ర్యదర్శులతో పాటు ముగ్గురు ప్రధాన కార్యదర్శులను నియ మిస్తూ జిల్లా అధ్యక్షులు బ్రహ్మ నంద్ ప్రకటించారు. ఉపాధ్య క్షులుగా కే రాకేష్ కుమార్ దినే ష్ మటోలియా, డాక్టర్ కేంద్ర లక్ష్మణ్, లాలా మున్నా, సామ సంతోష్ రెడ్డి, బండ్ల వెంకట స్వామి, ఉపాధ్యక్షులుగా కాగ్ని మాణిక్ రావు, పద్మాగౌడ్ గాదే శంకర్, నైతం రవి లను నియ మించారు. ప్రధాన కార్యదర్శు లుగా బోయర్ విజయ్, మాధ వరావు ఆమ్టే, ఘటిక క్రాంతి కుమార్ లను నియమించారు. కోశాధికారిగా బోసరే గణేష్ పాటిల్, ఆఫీస్ సెక్రటరీగా ధోని భీమరెడ్డి, సోష ల్ మీడియా ఇన్చార్జిగా స్వాప్న ల్ కత్తూరి, మోహన్ అగర్వాల్ మీడియా కన్వీనర్ గా లను ఏ కగ్రీవంగా నియమిస్తూ ప్రకటించారు.

# ఫోటోగ్రఫీ, వీడియో గ్రాఫర్ ల సంఘం మండల అధ్యక్షునిగా మచ్చ అజయ్



**ఇచ్చోడ, జనవరి 14, (ప్రజా జ్యోతి) :** ఇచ్చోడ మండల కేంద్రంలో ఫో టోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ ల అసోసియేషన్ నూతన కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు దొడ అశోక్ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక లు నిర్వహించారు. మండల అధ్యక్షులుగా మచ్చ అజయ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అబశ్రీశ్రీ మండల ఉపాధ్యక్షులుగా వారే రాజ్ ని, ప్రధాన కార్యదర్శిగా ఏ రేకర్ దయాకర్, కార్యదర్శిగా జాదవ్ విక్రమ్, ట్రెజరర్ గా ఎర్ర మహేష్ లను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు అజయ్ మచ్చ మాట్లాడుతూ తనమీద నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్ను కున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధ న్యవాదాలు తెలుపుతూ ఫోటో గ్రాఫర్లకు ఎల్లవేళలా అందుబా టులో ఉంటూ ఎటువంటి స మస్యలు రాకుండా చూసుకుం టానని, ఫోటోగ్రాఫర్ లందరికీ ప్రమాద బీమా ఉండేలా చేస్తా నని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల గౌరవ అధ్యక్షులు ధోనిపెల్లి గోవర్ధన్, రాజ కేంద్రీ, వంశీకృష్ణ, గణేష్, సుభాష్, ర మేష్, రాకేష్, రాహుల్, రామ్, ప్రశాంత్ లతో పాటు సిరికొండ, బజార్ హత్నూర్, ఇచ్చోడ మండలాల ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## నేషనల్ అసోసియేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి వివేక్

**మంచిర్యాల, 14, జనవరి ( ప్రజా జ్యోతి ):** నేషనల్ అసోసియేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరణ రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా ఘనంగా బుధవారం ఆవిష్కరించారు . ఈ కార్యక్రమానికి పోస్టల్ ఎంప్లాయిస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి ప్రభాకర్ మంచిర్యాల్ బ్రాంచ్ సెక్రటరీ శ్రీనివాస్ నాయకులు ప్రణబ్ భరత్ పోతలింగం భద్రయ్య మల్లు కుమార్ లు పాల్గొన్నారు



# సర్పంచ్‌గా గెలుపొందిన పదో తరగతి మిత్రునికి సన్మానం



కడెం,జనవరి 14 (ప్రజా జ్యోతి):ఇటీవల స్థానిక ఎన్నికల్లోసర్పంచ్ గా ఎన్నికైన లింగాపూర్ గ్రామ సర్పంచ్ కుమ్మరి రంజిత్ మరియు పాలకవర్గాన్ని లింగాపూర్ గ్రామ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల 2006 -07 మిత్రులు అందరూ కలిసి పాలకవర్గాన్ని బుధవారం రోజున గ్రామపంచాయతీ కార్యాలయంలో సన్మానించారు. లింగాపూర్ గ్రామ సర్పంచ్ కుమ్మరి రంజిత్ గ్రామంలోని జిల్లా పరిషత్ స్కూల్లో 2006-07 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేసి గెలుపొందిన మిత్రుడిని 2006-07 మిత్ర బృందం అందరూ కలిసి గ్రామపంచాయతీ కార్యాలయంలో తన మిత్రుడిని సన్మానించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మిత్రులు మాట్లాడుతూ, తమతోపాటు పదవ తరగతి పూర్తి చేసుకుని రాజకీయ రంగంలో చిన్న వయసు నుండి తనదైన పాత్రను పోషిస్తూ, అంతకుముందు గ్రామ ఉపసర్పంచ్ గా పదవి బాధ్యతలను చేపట్టి, నేడు మరో మెట్టు పైకి ఎక్కి గ్రామ సర్పంచ్ స్థాయికి ఎదగడంతో కుమ్మరి రంజిత్ ను మిత్రులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం లింగాపూర్ గ్రామ పాలకవర్గాన్ని రంజిత్ మిత్రులు శాలువాలకు సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు వార్డు మెంబర్లు మాట్లాడుతూ ఇట్టి సత్కారాన్ని చేపట్టిన 2006-07 పదవ తరగతి మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ తన గెలుపు పాత్రలో మిత్రులు కూడా భాగమై, ఈ రోజున ఇలా శాలువాతో సత్కరించిన మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 2006 -07 పదవ తరగతి విద్యార్థులు, వార్డు మెంబర్లు, పలువురు నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# రాజురా లో ఘనంగా ముగ్గుల పోటీలు





నేరడి గొండ, జనవరి 14, (ప్రజా జ్యోతి): నెరడిగొండ మండలంలోని రా జుర గ్రామంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో ని ర్వహించిన ముగ్గుల పోటీలు ముగిశాయి. గ్రామంలోని యు వతీలు, చిన్నారులు ఎంతో సంతోషంగా పాల్గొని అందమై న ముగ్గులు వేసి ఆకట్టుకున్నా రు. ముగ్గులు పరిశీలించిన బో థ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మొ దటి బహుమతి రాథోడ్ ప్రియ, రెండవ బహుమతి మధుమి త, మూడవ బహుమతి రాధిక లకు కుటుంబ సమేతంగా కలి సి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అం దజేశారు. అనంతరం ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ ఎల్లప్పుడూ గ్రామ మంతా కలిసికట్టుగా పండుగ లు జరుపుకోవాలని, ఎంతో చ క్కగా యువతులు ముగ్గుల పోటీల్లో హాజరుకావడం సం తోషంగా ఉందన్నారు. ఈ కా ర్యక్రమంలో మాజీ ఎంపీపీ జా దవ్ గణేష్, సర్పంచులు సరో జి, జాదవ్ సునీత రమేష్, స వాయిరాం, జాదవ్ ధన్ రాజ్, రాహుల్ తదితరులు ఉన్నారు.

# జిల్లాను తీసి వేస్తే బిజెపి రాష్ట్ర వ్యాప్త ఆందోళన

ఆసిఫాబాద్, జనవరి 14 (ప్రజాజ్యోతి): మండలం గోలేటి బిఎంఎస్ కార్యాలయం బిజెపి సమావేశంలో ఆత్మనిర్భర్ భారత్ కొమరం భీమ్ జిల్లా కన్వీనర్ కేసరి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ... గ్రామీణ పేదలకు ప్రతి ఒక్కరికి 125 రోజులపాటు పని కల్పించడంతోపాటు పల్లెలకు దీర్ఘకాలిక ఆస్తులను సృష్టించేందుకు కేంద్రం తీసుకొచ్చిన వీబీ-జీ రామ్ జీ చట్టం అద్భుతమైందని సమావేశంలో ఆయన మాట్లాడారు...వ్యవసాయ సీజన్లో కూలీలు దొరక్క ఇబ్బంది పడుతున్న అన్నదాతలకు ఈ పథకంతో ఉపశమనం లభిస్తుంది. నూతన చట్టం అమలుతో ఏటా రూ.1,51,282 కోట్లు ఖర్చవుతుంది. ఇందులో కేంద్ర వాటా రూ.95,692 కోట్లు, అన్ని రాష్ట్రాల వాటా మొత్తం కలిపి రూ.55,590 కోట్లు. గతేడాదితో పోల్చితే కేంద్రం ఈ ఏడాది అదనంగా రూ.17 వేల కోట్లు ఖర్చు చేయబోతోంది. తెలంగాణకు కూడా అదనంగా దాదాపు రూ. 340 కోట్లు కేంద్రం అందిస్తుందని తెలిపారు. ప్రజలకు మంచి జరు గుతుంటే కాంగ్రెస్కు అక్కసు ఎందుకన్నారు. ఆరు గ్యారంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మహిళలకు నెలకు 2500, వృద్ధులకు 4000 పెన్షన్, నిరుద్యోగ యువతకు నెలకు 4000 రూపాయలు, విద్యార్థినిలకు స్కూటీలు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఇచ్చిన హామీలను అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగాలని,రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్కు గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. రాష్ట్రంలో భాజపా అధికారంలోకి వస్తే మతపరమైన రిజర్వేషన్లను తొలగించి బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వై కృష్ణకుమారి. మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గుల్బం చక్రపాణి. అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి. జిల్లా కార్యదర్శి చేపూరి నవీన్ గౌడ్. 8వ వార్డు సభ్యులు చేపూరి లాస్య. నాయకులు శనిగారపు శ్రీనివాస్. దుర్గం వసంతరావు. నానవేణి రవి. కమ్మరి రవి తదిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మందమర్రి ఏరియాలో రిపబ్లిక్ డే, జాతర ఏర్పాట్లపై సమీక్ష.

మందమర్రి, జనవరి 13(ప్రజాజ్యోతి): మందమర్రి ఏరియా సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించనున్న రిపబ్లిక్ డే వేడుకలు, సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ఏరియా జనరల్ మేనేజర్,ఎన్. రాధాకృష్ణ అధికారులను ఆదేశించారు.స్థానిక జి.ఎం కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో, సింగరేణి హై స్కూల్ గ్రౌండ్లో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. అలాగే జనవరి 28 నుండి 31 వరకు ఆర్కే--01ఏ గని సమీపంలో జరగనున్న సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో పలు విభాగాల ఉన్నతాధికారులు, గనుల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యం కోసం నూతన హైమాస్ట్ లైట్లు

**గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ రవీందర్ కృషి**

ఆసిఫాబాద్ టౌన్ జనవరి 13 ప్రజా జ్యోతి: ఆసిఫాబాద్ మండలంలోని కొత్తగూడెం చౌరస్తాలో సీఆర్ఎస్ఆర్ నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక హైమాస్ట్ విద్యుత్ దీపాలను గుండి సర్పంచ్ జబరి రవీందర్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ సహకారం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ జబరి రవీందర్ మాట్లాడుతూ.. గ్రామాన్ని మరింత సురక్షితంగా, సుందరంగా తీర్చిదిద్దే దిశగా హైమాస్ట్ లైట్లు కీలకంగా నిలుస్తాయని అన్నారు. ఇప్పటికే మోర్లే వెంకటి ఇంటి సమీపంలోని చౌరస్తాలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొంటూ, రానున్న రోజుల్లో గ్రామంలోని ప్రతి ప్రధాన చౌరస్తాలో ఇలాంటి దీపాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చందకడే సంతోష్, వార్డు సభ్యులు బట్టుపెల్లి ప్రవీణ్, రాస్పెల్లి మోహన్, జబరి రాజు, రాంటెంకి తిరుపతి, మాజీ పాక్స్ డైరెక్టర్ నారా ఆశన్నతో పాటు గ్రామస్తులు కోలే చిన్ను, తులసీరామ్, పాలక్ రావు, శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి:జలపతి రావు,మేంఘు

ఆసిఫాబాద్, జనవరి 13 (ప్రజాజ్యోతి): సంక్రాంతి పండుగను రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోలం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు,సరండి గ్రామపంచాయతీ గ్రామ పటేల్ కోట్రంగే మేంఘుజీ కోరారు.సంక్రాంతి పండుగ పల్లె వాసనలు, కుటుంబ సమ్మేళనం, ఆత్మీయ అనుబంధాల పునర్మిళనం అన్నారు.సంక్రాంతి ప్రయాణం ఆనంద ప్రయాణం కావాలని ఆకాంక్షించారు.నిర్లక్ష్యం చేయకుండా వాహనం నడపాలని, వేగం కాదు, భద్రతే నిజమైన గమ్యం అన్నారు.ప్రజలందరూ కుటుంబ సమేతంగా ఆనందోత్సాహాలతో ప్రేమాను రాగలతో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వారు శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పాఠశాలలకు సెలవులు రావడంతో విద్యార్థులు, చిన్నారులు ఇంటి సమీప ప్రాంతాల్లో పతంగులు ఎగురవేస్తున్న నేపథ్యంలో చైనా మంజా వినియోగంపై ఆందోళన వ్యక్తం చేశారు. చైనా మంజా ప్రమాదకరమైనదని తెలిపారు. గతంలో దాని వల్ల పలువురు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు లేకపోలేదన్నారు. ద్విచక్ర వాహనాలపై, నడిచే వారు మంజాకు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని సంకోసించారు.చైనా మంజా విక్రయం, వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని, అక్రమంగా అమ్మకాలు లేదా వినియోగం కనిపిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని వారు సూచించారు. సంక్రాంతిని,కనుమ భోగి పండుగను ఆనందంగా, సురక్షితంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ జరుపుకోవాలని ఆకాంక్షించారు.



## నారాయణ అంటే నాయకుడు మాత్రమే కాదని ఆపద్బాంధవుడు

**సర్పంచ్ కృష్ణాజి నానమ్మ అనారోగ్యంతో! పరామర్శించిన:నారాయణ**

**ఆసిఫాబాద్, జనవరి 14 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండలంలోని బంబారా సర్పంచ్ బెండరే కృష్ణాజి నానమ్మ అనారోగ్యంతో ఉండడంతో వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గురునులే నారాయణ పరామర్శించారు.ఆ కుటుంబానికి మనో ధైర్యాన్ని కల్పించారు.అన్నివిధాలుగా నిరుపేదలకు తోడుంటానని తెలిపారు. నిరుపేదల బతుకులు మార్చడమే తన లక్ష్యం అన్నారు. ప్రజల బాగోగులు తెలుసుకుని తగిన సహాయాన్ని, మనో ధైర్యాన్ని అందిస్తే కుటుంబం బరోసగా ఉంటుందని ఆకాంక్షించారు.పేదల కష్టనష్టాలను తెలుసుకుని పైస్థాయి నాయకులకు చేరవేస్తానన్నారు. ప్రజలు ఏ ఆపదలో ఉన్న తన దృష్టికి తీసుకుని రావాలని ఆయన కోరారు. నారాయణ అంటే నాయకుడు మాత్రమే కాదని ఆపద్బాంధవుడని ప్రజలకు బరోసాన్ని సూచించారు.బిసి సెల్ అధ్యక్షుడు జాబురే గణేష్ ,సెల్వెట్కార్ పెంటూ,మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గొంతుకకు ప్రతీకగా ప్రజా జ్యోతి పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు

**మందమర్రి జనవరి 14 ప్రజా జ్యోతి :** చెన్నూర్ ప్రజా సమస్యలు మూగబోయే కాలంలో, అధికార దర్పానికి ఎదురుగా నిలిచే నిర్భయ జర్నలిజానికి ప్రతీకగా ప్రజా జ్యోతి పత్రిక నిలిచిందని మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు పేర్కొన్నారు. ప్రజా జ్యోతి పత్రిక రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం చెన్నూర్ మాజీ శాసనసభ్యులు, మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు మంచిర్యాల జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మి లు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నల్లాల ఓదెలు మాట్లాడుతూ--- నేటి సమాజంలో నిజాలను చెప్పే గొంతుకలు తగ్గిపోతున్న వేళ, ప్రజల బాధలు, అన్యాయాలు, అక్రమాలను ప్రశ్నించే ధైర్యం ప్రజా జ్యోతి పత్రిక చూపుతోందన్నారు. అధికారానికి భయపడకుండా, ప్రజల పక్షాన నిలబడే మీడియా మాత్రమే ప్రజాస్వామ్యానికి రక్షణ కవచమని స్పష్టం చేశారు. ప్రజా జ్యోతి పత్రిక గ్రామీణ ప్రజల సమస్యలను పత్రికా పరిమితుల్లోనే కాదు, ప్రజా ఉద్యమాలుగా మార్చే శక్తిని కలిగి ఉందని ప్రశంసించారు. ప్రజా స్వరం నొక్కబడుతున్న ఈ కాలంలో, ప్రజా జ్యోతి లాంటి పత్రికలు సమాజానికి అవసరమని, అవే ప్రజాస్వామ్యానికి నిజమైన వెలుగులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి ప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని పత్రికకు మద్దతు ప్రకటించారు. ప్రజల పక్షాన నిలవాలని పలువురు ఆకాంక్షించారు.



## గౌతం వాగ్మేర్ కు ఘన నివాళ్లు ఎన్నో బలిదానాల ఫలితమే అంబేద్కర్ పేరు

**ఘనంగా నమాంతర్ దివస్**

**ఆసిఫాబాద్, జనవరి 14 (ప్రజాజ్యోతి):** మరాఠ్వాడా విద్య పీఠానికి అంబేద్కర్ పెట్టిన రోజును నమాంతర్ దివస్ వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ఎన్నో బలిదానాల ఫలితమే అంబేద్కర్ పేరును మరాఠ్వాడా విద్య పీఠానికి పెట్టారని అన్నారు.జనవరి 14, 1994న మరాఠ్వాడా విశ్వవిద్యాలయానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరు పెట్టారని ఈ విశ్వవిద్యాలయం భారతదేశంలోని మహారాష్ట్ర రాష్ట్రంలో ఉందని తెలిపారు. అంబేద్కర్ పేరు పెట్టడం ద్వారా, విశ్వవిద్యాలయం అతని సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం చేసిన కృషిని ఈ సమాజం గుర్తించిందని అన్నారు.మరాఠ్వాడా విశ్వవిద్యాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం ద్వారా, విశ్వవిద్యాలయం అతని ఆదర్శాలను మరియు విలువలను ప్రోత్సహించడానికి మరియు భవిష్యత్ తరాలకు అతని సందేశాన్ని అందించడానికి ప్రతిజ్ఞ అని వారు అన్నారు.

**గౌతం వాగ్మేర్ కు ఘన నివాళ్లు**

మరాఠ్వాడా విశ్వవిద్యాలయశీ పేరు మార్పు కోసం జరిగిన ఉద్యమంలో ఆత్మదహనం చేసుకొన్న దళిత పాంథర్ నాయకుడు గౌతం వాగ్మేర్ కు అంబేద్కర్ సంఘం, భారతీయ బౌద్ధ మహాసభ,రామా బాయి మహిళా మండలి



ఆధ్వర్యంలో బుధవారం ఘన నివాళ్లు అర్పించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పంచశీల ఆలపించి,మౌనం పాటించారు. ఆయన ఆత్మదహనం చేసుకోవడం వల్లనే అంబేద్కర్ విశ్వవిద్యాలయం పేరు పెట్టడం జరిగిందని పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, వాంకిడి గ్రామపంచాయతీ సర్పంచ్ చునార్కర్ సతీష్,ఉపసర్పంచ్ దీపక్, నాయకులు దుర్గం తిరుపతి,దుర్గాజి, ఉప్రే జయరాం, దుర్గం సునీల్ కుమార్, శ్యామ్ రావు, రాజేశ్వర్,రోషన్,విలాస్, రామ బాయి మహిళా మండలి సభ్యులు, సిద్ధార్థ యువజన సంఘం, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోటీలలో పాల్గొనీ సత్తా చాటాలి

**ఆసిఫాబాద్, జనవరి 14 (ప్రజాజ్యోతి):** విద్యార్థుల కోసం నిర్వహించే ఏ పోటీలలో నైనా విద్యార్థి విద్యార్థులు పాల్గొని వారి సత్తా చాటాలని వాంకిడి మండల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చునార్కర్ సతీష్, ఉపసర్పంచ్ దీపక్ ముండే అన్నారు. బుధవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో భారతీయ బౌద్ధమహా సభ, సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో నామాంతర్ దివస్ సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలిచిన విద్యులకు బహుమతుల ప్రధాన కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు.

**ముగ్గుల పోటీకి మంచి స్పందన**

సమతా సైనిక్ దళ్ , భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నామాంతర్ దివస్,సంక్రాంతి పండుగ సందర్భంగా బుధవారం నిర్వహించిన ముగ్గుల పోటీలకు మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా 20 టీములు పోటీలో పాల్గొన్నాయి.ఈ కార్యక్రమంలో భారతీయ



బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, వాంకిడి గ్రామపంచాయతీ సర్పంచ్ చునార్కర్ సతీష్,ఉపసర్పంచ్ దీపక్, నాయకులు దుర్గం తిరుపతి,దుర్గాజి, ఉప్రే జయరాం, దుర్గం సునీల్ కుమార్, శ్యామ్ రావు, రాజేశ్వర్,రోషన్,విలాస్, రామ బాయి మహిళా మండలి సభ్యులు, సిద్ధార్థ యువజన సంఘం, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటలో గెలుపు ఓటములు సహజమే. సర్పంచ్ నూతి రామయ్య

**జన్నారం,జనవరి14(ప్రజాజ్యోతి):** ఆటలతో గెలుపు ఓటములు సహజమేనని రాంపూర్ సర్పంచ్ నూతి రామయ్య అన్నారు.జన్నారం మండలంలోని రాంపూర్ గ్రామంలో సంక్రాంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ నూతి రామయ్య, ఉప సర్పంచ్ ఒడ్డెటి వెంకటేష్, చంద్రశేఖర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, జడి తిరుపతి ల సహకారంతో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ముగుసింది. మొదటి బహుమతి సర్పంచ్ నూతి రామయ్య అందించగా రెండవ బహుమతి ఉప సర్పంచ్ ఒడ్డెటి వెంకటేష్ అందించారు. మూడవ బహుమతి చంద్రశేఖర్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ అందచేశారు. నాల్గవ బహుమతి జాడి తిరుపతి అందచేశారు. ఈ సందర్భంగా గ్రామ యువకుడు తీగల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి యువకుడు ఆదర్శంగా నిలవాలని ఎవరిలో ఏ స్కిల్ ఉందో అది బయట పెట్టాలని దానికి గ్రామ పెద్దలు సహకారంతో ముందుకు వచ్చి సహకరిస్తామని ఆయన అన్నారు ఈ క్రీడలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆర్గనైజేషన్ లింగాల వెంకటేష్, లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో 1లక్షా 81 వేల 778 ఓటర్లు

- మంచిర్యాల తుది ఓటర్ల జాబితా ప్రకటించిన మున్సిపల్ కమీషనర్
- అన్ని రాజకీయ పార్టీలతో సమావేశమైన కమీషనర్




**మంచిర్యాల, 14, జనవరి ( ప్రజా జ్యోతి ):** తెలంగాణలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం తుది ఓటర్ల జాబితాను వెల్లడించింది. ఎన్నికలు జరగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో మొత్తం 52,43,023 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపింది. వీరిలో 25,62,369 మంది పురుషులు, 26,80,014 మంది మహిళలు, 640 మంది ట్రాన్స్ జెండర్ ఓటర్లు ఉన్నారని వెల్లడించింది. ఈ మేరకు ఎన్నికల ప్రక్రియకు సర్వం సిద్ధం అవుతోంది. అందులో భాగంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో 1లక్షా 81 వేల 778 ఓటర్లుగా మంచిర్యాల తుది ఓటర్ల జాబితా ప్రకటించిన మున్సిపల్ కమీషనర్ ప్రకటించారు . బుధవారం నుంచి ఈ ముసాయిదా పోలీస్ స్టేషన్లో జాబితాలు ప్రజల అందరి సమాచారం కోసం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం, మంచిర్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, మంచిర్యాల నగరపాలక సంస్థ కార్యాలయం, మంచిర్యాల తహసీల్దార్ కార్యాలయం, నస్పూర్ తాసిల్దార్ కార్యాలయం, హాజీపూర్ తహసీల్దార్ కార్యాలయం, మంచిర్యాల సబ్-కార్యాలయాల రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద నోటీసు బోర్డుల వద్ద ఉంచారు . సంబంధిత కార్యాలయాల వివరాలు తెలిపారు. ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాలు ఉంచబడ్డాయి . మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో మొత్తం 60 వార్డుల్లో పురుష ఓటర్లు 90 వేల 646 మంది, మహిళా ఓటర్లు 91 వేల 111 మంది , ఇతరులు 21 మంది తో కలిపి మొత్తం ఓటర్లు 1లక్షా 81 వేల 778 ఓటర్లు గా లెక్క తేల్చారు .ఈ తుది ఓటర్ల జాబితా పై బుధవారం మంచిర్యాల నగరపాలక సంస్థ కమిషనర్ కే.సంపత్ కుమార్ అధ్యక్షన అన్ని రాజకీయ పార్టీలు అనగా కాంగ్రెస్, బి ఆర్ ఎస్ , బిజెపి తదితర లో సమావేశాన్ని నిర్వహించారు . ఇందులో పాల్గొన్న నాయకులు వివిధ వార్డుల్లోని జాబితాలో దొర్లిన తప్పులను కమిషనర్ దృష్టికి తీసుకు వచ్చారు . వాటిని కమిషనర్ నోట్ చేసుకుని పై అధికారులకు తెలియజేస్తామని వారికి వివరించారు .



# సాంగ్వి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్‌లో చేరిక

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 14 ప్రజా జ్యోతి:** గాదిగూడ మండలం సాంగ్వి గ్రామ పంచాయతీ సర్పంచ్ మడావి సరస్వతి, ఉపసర్పంచ్ కొడప సంతోష్ శుక్రవారం కుమురంభీమ్ ఆసిఫాబాద్ డీసీసీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సుగుణక్క వారికి పార్టీ కండువాలు వేసి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ముందుంటుందని పేర్కొంటూ, సాంగ్వి గ్రామ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్‌లో చేరిన సరస్వతి, సంతోష్ మాట్లాడుతూ సుగుణక్క నాయకత్వం, సీఎం రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వ పాలనపై విశ్వాసంతోనే పార్టీలో చేరినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ నాయకులు, మండల స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో వార్తా పత్రికలు మూల స్తంభాలు



**మంచిర్యాల, 14, జనవరి ( ప్రజా జ్యోతి ):** ప్రజాస్వామ్యంలో వార్తాపత్రికలు మూల స్తంభాలని,ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో నిలబెట్టడంలో పత్రికల పాత్ర ఎంతో ఉందని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కే.సంపత్ కుమార్ కొనియాడారు. మంచిర్యా మున్సిపల్ కార్యాలయంలోని ఆయన చాంబర్లో " ప్రతి అక్షరం - ప్రజల కోసం " సమాజానికి ఉపయోగపడుతూ , తద్వారా ప్రజలకు, కార్మికులకు, రాజకీయ పార్టీలకు చేరువవుతూ ఉపయోగ పడుతున్న " ప్రజా జ్యోతి" పత్రిక క్యాలెండర్ ను భుధవారం మున్సిపల్ కమిషనర్ అయన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ ఆవిస్కరణలో కాంగ్రెస్ ,బిజెపి, బిఆర్ఎస్ ఇతర పార్టీలకు చెందిన నాయకులు కూడా పాల్గొన్నారు . ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పత్రికా విలేకరులు, జర్నలిస్టులు ప్రతి వార్తను నిష్పక్ష పాతంగా రాయాలని నిజాన్ని నిర్భయంగా వెలికి తీయాలని కోరారు.ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వార్తల రూపంలో చక్కటి సందేశాలను ఇస్తూ ఉపయోగపడుతున్నాయని అన్నారు. నిష్పక్షపాతంగా వార్తలను ప్రచురిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటు, అన్యాయాలను ఎండ గడుతున్న " ప్రజా జ్యోతి" పత్రికకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు మంచిర్యాల " ప్రజా జ్యోతి" పత్రిక స్టాఫ్ రిపోర్టర్ సలామొద్దిన్ , ఆర్సి రిపోర్టర్ రాళ్ల బండి రాజన్న, మున్సిపాలిటీ పరిపాలన విభాగం మేనేజర్ సంపత్ కుమార్ తదితర లు పాల్గొన్నారు.

# కన్నీరు పెడుతున్న క్యాతనపల్లి శ్వేతపత్రం విడుదల



**రామకృష్ణాపూర్, జనవరి 14 (ప్రజా జ్యోతి):** క్యాతనపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి కుంటుపడిన పరిస్థితులపై బిఆర్ఎస్ పార్టీ కన్నీరు పెడుతున్న క్యాతనపల్లి శ్వేతపత్రాన్ని విడుదల చేసింది.ఈ సందర్భంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని, పట్టణ అభివృద్ధికి బలమైన పునాది పడిందని తెలిపారు. సింగరేణి కార్మికులకు ఇళ్ల పట్టాలు, రహదారులు, విద్యుత్ దీపాలు, తాగునీటి సౌకర్యాలు, పిల్లల ఆటస్థలాలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలయ్యాయని చెప్పారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కారణాలతో ఇప్పటికే ప్రారంభించిన అభివృద్ధి పనులను నిలిపివేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందని విమర్శించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు కంభగోని సుదర్శన్ గౌడ్‌తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ ప్రత్యేకత!

సంవత్సరమంతా కష్టపడి పండించిన పంట ఇంటికి చేరిన ఆనందంలో ఈ పండుగను జరుపుకుంటారు. భూమికి,వర్షానికి,సూర్యుడికి,పశువులకు నమస్కరించి కృతజ్ఞత తెలియజేస్తారు.అందుకే ఈ పండుగ రైతు జీవితానికి ప్రతీకగా నిలుస్తుంది.సంక్రాంతి పండుగను సాధారణంగా ప్రజలందరూ మూడు రోజుల పాటు జరుపుకుంటారు.మొదటి రోజు భోగి.ఈరోజున పాత వస్తువులను కాల్చి కొత్త జీవితం ప్రారంభించాలనే భావనతో ఇరుగుపొరుగు వారందరు కలిసి భోగి మంటలు కాలుస్తారు.మరసటి రోజు మకర సంక్రాంతి ప్రధాన పండుగా ప్రజలు జరుపుకుంటారు.ఈరోజున ఇళ్ల ముందు ఆడపడుచులు అందమైన ముగ్గులు వేసి, గొబ్బెమ్మలు పెడతారు,కొత్త వస్త్రాలు ధరించి దేవుడిని పూజిస్తారు.మూడవ రోజు కనుమ పండగ.కనుమ రోజున ప్రజలు వారి పాడి పశువులకు పూజలు చేసి,వాటి ప్రాముఖ్యతను చాటి చెబుతారు.సంక్రాంతి సందర్భంగా ప్రత్యేకమైన పిండి వంటకాలు తయారు చేస్తారు. అరిసెలు,సకినాలు,పొంగలి, పాయసం,గారెలు వంటి వంటకాలు ఈ పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.ఇవన్నీ నూతన పంటతో తయారు చేయడం ఆనవాయితీ మారింది.ఈ పండుగ సమయంలో పిల్లలు ఆనందంగా గాలిపటాలు ఎగరవేయడం,హరిదాసుల పాటలు,గంగిరెద్దుల ఆటలు గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ఉత్సాహాన్ని కలిగిస్తాయి.కుటుంబ సభ్యులు అందరూ కలిసి ఆనందంగా గడపడం సంక్రాంతి ప్రత్యేకత.సంక్రాంతి పండుగ మనకు కృతజ్ఞత, శ్రమవిలువ,ప్రకృతితో అనుబంధం అనే గొప్ప సందేశాలను ఇస్తుంది.ఇది మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే అద్భుతమైన పండుగ అని తెలుగు ప్రజలు భావిస్తారు.

# ప్రజాసమస్యల పరిష్కారం కోరుతూ మంత్రిని కలిసిన మాజీ డీసీసీ అధ్యక్షులు

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 14 ప్రజా జ్యోతి:** నిర్మల్ కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ జూపల్లి కృష్ణారావు ని ఆసిఫాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పలు ప్రజాసమస్యలను విన్నవించారు.

ఈ సందర్భంగా మాజీ జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, కుమురంభీం జిల్లా ఆర్టీఏ మెంబర్ లావుడ్య రమేష్, మాజీ ఎంపీపీ బొమ్మెనా బాలేష్ గౌడ్, మండల అధ్యక్షుడు మసాదే చరణ్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ఎండి ఆసిఫ్ అలీ, సేవాలాల్ ఉత్సవ కమిటీ జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్‌తో పాటు కాషాయయ్య, షేక్ ఖలీం, మహేష్ గౌడ్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో గెలిపియో దిశగా ప్రతి ఒక్కరు పని చేయాలి



**మంచిర్యాల, 14, జనవరి ( ప్రజా జ్యోతి)** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలిపి గెలుపు దిశగా నాయకులు కార్యకర్తలు కలిసి పనిచేయాలని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు దిశా నిర్దేశం చేశారు.రాబోయే కార్పొరేషన్ గెలుపే దిశగా పనిచేయాలని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని వారి నివాసం ఎల్ఐసి కాలనీ వద్ద బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంను నిర్వహించిన మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ లు.అనంతరం దివాకర్ రావు మాట్లాడుతూ, రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ టికెట్లు పొందినవారి గెలుపు తథ్యం అని అన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ నియమాలు,క్రమశిక్షణకు లోబడి పనిచేస్తూ బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని సూచించారు. ఇటీవల పార్టీ గుర్తు లేకుండా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బి పార్టీకి బ్రహ్మరథం పట్టారని, అదే స్ఫూర్తితో కారు గుర్తుతో జరిగే రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో పంచాయతీ ఫలితాలే మాదిరిగా,ఫలితాలు వస్తాయని ప్రజలందరూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కారు గుర్తుకు ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.ప్రతిపక్షం లో ఉన్నప్పటికీ గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎక్కువ మంది సర్పంచులు గెలుపొందడం పార్టీ బలాన్ని స్పష్టంగా చూపిస్తోందని ఆయన తెలిపారు. పార్టీ టికెట్ ఎవరికీ ఇచ్చినా అభ్యర్థి గెలుపు లక్ష్యంగా పనిచేయాలని దిశ నిర్దేశం చేశారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ పైన పూర్తి అసంతృప్తిగా ఉన్నారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలు కారు గుర్తుకు ఓటు వేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 అమలు గాని హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి మరొకసారి కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రజలకు గుర్తు చేయాలని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. మంచిర్యాల కార్పొరేషన్ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు,మండల నాయకులు,టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

## బీమ్మయ్యక్ దేవాలయానికి త్రాగునీరు, రోడ్డు సౌకర్యం కల్పించాలి



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 14 ప్రజా జ్యోతి:** కోలాం గిరిజనుల కుల ఆరాధ్యదైవం శ్రీ సమ్మెల భీమ్మయ్యక్ వార్షిక ఉత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వాంకిడి మండలం ఖిరిడి గ్రామ శివారులోని సమ్మెల భీమ్మయ్యక్ ఆలయాన్ని ప్రజా సంఘాల నాయకులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సాటి మాసంలో భీమ్మయ్యక్ జాతరను కోలాం గిరిజనులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని తెలిపారు. అయితే ఆలయానికి వెళ్లేందుకు సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఆలయ పరిసరాల్లో త్రాగునీటి సౌకర్యం లేక ఎడ్ల బండ్ల ద్వారా నీటిని తీసుకెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. కావున ప్రభుత్వం స్పందించి భీమ్మయ్యక్ దేవాలయానికి రోడ్డు సౌకర్యంతో పాటు శాశ్వత త్రాగునీటి ఏర్పాట్లు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీయస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్, కోలాం సంఘం జిల్లా అధ్యక్షుడు జలపతి, ఆలయ పూజారి కోవా మరోతి, భీమ్ రావు, కేవీపీయస్ జిల్లా నాయకుడు మల్లేష్, డి వై ఎఫ్ ఐ జిల్లా నాయకుడు దుర్గం నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గొంతుకగా ప్రజా జ్యోతి పత్రిక

**నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన మున్సిపల్ కమిషనర్**

**మందమర్రి టౌన్ జనవరి 14 ప్రజా జ్యోతి :** మందమర్రి ప్రజల సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకొస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న ప్రజా జ్యోతి పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు ప్రజా జ్యోతి పత్రిక బృందంతో కలిసి బుధవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ రాజలింగు మాట్లాడుతూ ప్రజా జ్యోతి పత్రిక ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, ప్రజల పక్షాన నిలబడి నిజాలను నిర్భయంగా ప్రచురించడం అభినందనీయమన్నారు. ప్రజల సమస్యలను పాలన దృష్టికి తీసుకువచ్చే విషయంలో పత్రిక పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. నూతన సంవత్సర క్యాలెండర్ రూపకల్పన ఆకర్షణీయంగా ఉండటంతో పాటు ప్రజలకు ఉపయోగపడే సమాచారం అందించే విధంగా ఉందని ప్రశంసించారు. ప్రజా జ్యోతి పత్రిక మరింతగా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకోవాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి పత్రిక ప్రతినిధులు, పాత్రికేయులు, స్థానికులు పాల్గొన్నారు.





## 108 ఉమ్మడి జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ ( పీఎం ) ఆకస్మిక తనిఖీ చేసిన సామ్రాట్

**వాంకిడి,జనవరి 12(ప్రజాజ్యోతి ):** జిల్లా కేంద్రం లో 108 అంబులెన్స్ లను మంగళవారం రోజున ఆకస్మిక తనిఖీ చేసిన సామ్రాట్ అంబులెన్స్ లోని మెడికల్ ఎక్యుమెంట్స్ పనితీరును మరియు మెడిసిన్ ను తనిఖీ చేయడం జరిగినది మూడు నెలల రికార్డ్స్ ను చూడడం జరిగినది పలు సూచనలు చేయడం జరిగినది 108 కు ఫోన్ రాగానే తక్షణమే స్పందించాలి అని అనడం జరిగినది ఎక్స్పైరీ మెడిసిన్ నెల ముందే తీసివేయాలని చెప్పడం జరిగినది పాల్గొన్నవారు ఈఎంటిలు ప్రవీణ్ పరుశురాం పైలెట్లు కొమరయ్య విలాస్ లు వున్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో లోన్వెల్లి గ్రామంలో ప్రజాబాట. గృహజ్యోతి కరపత్రాలు పంపిణీ

**జనవరి13,సిర్పూర్(టి)నియోజకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలంలోని లోనువెల్లి గ్రామంలో ఈరోజు మంగళవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పల్లె బాట కార్యక్రమం నిర్వహించి విద్యుత్తు వినియోగదారులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. గృహ మరియు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు విద్యుత్తు ప్రమాదాల నివారణకై తగు సూచనలు చేస్తూ గృహజ్యోతి కరపత్రాలను పంచారు . అలాగే వినియోగదారులకు, నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ ప్రజలు, సిర్పూర్ ఇన్చార్జ్ ఏఈ జగన్మోహన్, శ్రీనివాస్, లైన్ ఇన్స్పెక్టర్ సురేష్ లైనమెన్, తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్ మున్సిపల్ ఓటర్ల జాబితా విడుదల

**కాగజ్‌నగర్ రూరల్: జనవరి13 (ప్రజా జ్యోతి):** కాగజ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో తాజా ఓటర్ల జాబితాను ఎన్నికల అధికారులు విడుదల చేశారు. విడుదల చేసిన జాబితా ప్రకారం మున్సిపాలిటీలో మొత్తం 51,205 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. వీరిలో 25,004 మంది పురుష ఓటర్లు, 26,193 మంది మహిళా ఓటర్లు కాగా, ఇతరులు 8 మంది ఉన్నారు. మొత్తం ఓటర్లలో పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య అధికంగా ఉండటం గమనార్హమని అధికారులు తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఓటరు తమ పేరు, చిరునామా, వయస్సు వంటి వివరాలను జాగ్రత్తగా పరిశీలించుకోవాలని సూచించారు. జాబితాలో తప్పులు ఉంటే సంబంధిత ఎన్నికల కార్యాలయాన్ని సంప్రదించి సవరణలు చేయించుకోవాలని అధికారులు తెలిపారు. ఓటు హక్కు ప్రతి పౌరుని మౌలిక హక్కు అని, ఎన్నికల్లో చురుకైన భాగస్వామ్యం కల్పించుకోవాలని పిలుపునిచ్చారు.

## బొడ్డు తిరుపతికి అశ్రునివాళి అర్పించిన శ్రీరాంపూర్ ఏరియా ఐఎన్‌టీయూసీ నాయకులు

**మంచిర్యాల, 14, జనవరి ( ప్రజా జ్యోతి ):** శ్రీరాంపూర్ ఏరియా ఐఎన్టీయూసీ ఎస్డిఎల్ ఆపరేటర్స్ ఇన్చార్జ్ బొడ్డు తిరుపతి అకాల మరణానికి కి శ్రీరాంపూర్ ఏరియా ఐఎన్టీయూసీ నాయకులు అశ్రునివాళి అర్పించారు . బుధవారం మధ్యాహ్నం శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ జెట్టి.శంకర్ రావు ఆధ్వర్యంలో బొడ్డు తిరుపతి సొంత ఊరు కర్ణ మామిడి కి వెళ్లి తిరుపతి అకాల మరణానికి చింతిస్తూ 5 డేస్ కార్యక్రమానికి వారి హాజరు య్యారు .అయన చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులని ఓదార్చి వారికి మనోధైర్యం ఇచ్చారు .

# ఎన్నో బలిదానాల ఫలితమే అంబేద్కర్ పేరు

### ఘనంగా నమాంతర్ దివస్

**వాంకిడి,జనవరి 14(ప్రజా జ్యోతి ):** మరాత్వాడా విద్య పీఠానికి అంబేద్కర్ పెట్టిన రోజును ( నమాంతర్ దివస్) మండల కేంద్రంలో ని జేత్వాన్ బుద్ధ విహార్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్నో బలిదానాల ఫలితమే అంబేద్కర్ పేరును మరాత్వాడా విద్య పీఠానికి పెట్టారని అన్నారు. జనవరి 14, 1994న మరాత్వాడా విశ్వవిద్యాలయానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరు పెట్టారని ఈ విశ్వవిద్యాలయం భారతదేశంలోని మహారాష్ట్ర రాష్ట్రంలో ఉంది. అంబేద్కర్ పేరు పెట్టడం ద్వారా, విశ్వవిద్యాలయం అతని సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం చేసిన కృషిని ఈ సమాజం గుర్తించిందని అన్నారు. మరాత్వాడా విశ్వవిద్యాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం ద్వారా, విశ్వవిద్యాలయం అతని ఆదర్శాలను మరియు విలువలను ప్రోత్సహించడానికి మరియు భవిష్యత్ తరాలకు అతని సందేశాన్ని అందించడానికి ప్రతిజ్ఞ అని వారు అన్నారు.

### గౌతం వాగ్మేర్ కు ఘన నివాళ్లు

మరాత్వాడా విశ్వవిద్యాలయశీ పేరు మార్పు కోసం జరిగిన ఉద్యమంలో ఆత్మదహనం చేసుకొన్న దళిత పాంథర్ నాయకుడు గౌతం వాగ్మేర్ కు అంబేద్కర్ సంఘం,



భారతీయ బౌద్ధ మహాసభ,రామ బాయి మహిళా మండలి ఆధ్వర్యంలో బుధవారం ఘన నివాళ్లు అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పంచశీల ఆలపించి,మౌనం పాటించారు. ఆయన ఆత్మదహనం చేసుకోవడం వల్లనే అంబేద్కర్ విశ్వవిద్యాలయం పేరు పెట్టడం జరిగిందని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, వాంకిడి గ్రామపంచాయతీ సర్పంచ్ చునార్కర్ సతీష్,ఉపసర్పంచ్ దీపక్, నాయకులు దుర్గం తిరుపతి,దుర్గాజి, ఉప్రే జయరాం, దుర్గం సునీల్ కుమార్, శ్యామ్ రావు, రాజేశ్వర్,రోషన్,విలాస్, రామ బాయి మహిళా మండలి సభ్యులు, సిద్దార్థ యువజన సంఘం, సభ్యులు పాల్గొన్నారు.

# పోటీలల్లో పాల్గొనీ సత్తా చాటాలి

**వాంకిడి,జనవరి 14(ప్రజాజ్యోతి ):** విద్యార్థుల కోసం నిర్వహించే ఏ పోటీలలో నైనా విద్యార్థి విద్యార్థులు పాల్గొని వారి సత్తా చాటాలని వాంకిడి సర్పంచ్ చునార్కర్ సతీష్, ఉపసర్పంచ్ దీపక్ ముండే లు అన్నారు. బుధవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో భారతీయ బౌద్ధమహా సభ, సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో నామాంతర్ దివస్ సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలిచిన విద్యులకు బహుమతుల ప్రధాన కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. ముగ్గుల పోటీకి మంచి స్పందన సమతా సైనిక్ దళ్ , భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నామాంతర్ దివస్,సంక్రాంతి పండుగ సందర్భంగా బుధవారం నిర్వహించిన ముగ్గుల పోటీలకు మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా 20 టీములు పోటీలో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ



జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, వాంకిడి గ్రామపంచాయతీ సర్పంచ్ చునార్కర్ సతీష్,ఉపసర్పంచ్ దీపక్, నాయకులు దుర్గం తిరుపతి,దుర్గాజి, ఉప్రే జయరాం, దుర్గం సునీల్ కుమార్, శ్యామ్ రావు, రాజేశ్వర్,రోషన్,విలాస్, రామ బాయి మహిళా మండలి సభ్యులు, సిద్దార్థ యువజన సంఘం, సభ్యులు పాల్గొన్నారు.

# జంగు పటేల్ సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే కోవ లక్ష్మీ

**కెరమెరి జనవరి 14 ప్రజా జ్యోతి:** : సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి తెలిపారు. బుధవారం, కెరమెరి మండలంలోని చిన్న సాకడ (శ్యాంరావుగూడ) లో స్వర్గీయ శ్రీ పెందోర్ జంగు పటేల్ స్మారక కబడ్డీ 26వ క్రీడోత్సవాలు జరగడం జరిగింది. ఈ సందర్భంగా, ఎమ్మెల్యే మొదట జంగు పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తరువాత క్రీడాకారులతో పరిచయం చేసుకుని ఆట ప్రారంభం చేశారు. ఆమె క్రీడాకారులకు స్నేహపూరిత పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని, క్రీడల్లో స్ఫూర్తిని తీసుకురావాలని సూచించారు. క్రమంగా, ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకురాలు మర్సుకోల సరస్వతి, మాజీ ఎంపీపీలు పెందోర్ మోతిరాం, అబ్దుల్ కలాం, సర్పంచులు పెందోర్ ఆనందరావు, తుంరం లచ్చు, కుడ్మేత కొద్దు, కుంరం అంబరావు, ఆత్రం లక్ష్మణ్, అలాగే నాయకులు యునుష్, దందు, సోము తదితరులు పాల్గొన్నారు.





# ఆత్మరాం నాయక్ కబడ్డీ ఫైనల్ ఉత్సాహభరిత ముగింపు

### పులిమడుగు విజేత, భీమారం రన్నర్-అప్‌గా నిలిచిన కబడ్డీ పోటీ

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 14 ప్రజా జ్యోతి:** గోలేటి సింగరేణి గ్రౌండ్‌లో అజ్మీర ఆత్మరాం నాయక్ యువ సైన్యం ఆధ్వర్యంలో ఆత్మరాం నాయక్ జనవరి 15వ తేదీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలు ఫైనల్ దశకు చేరుకున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి పలుజట్లు పోటీలో పాల్గొని ఉత్సాహభరితంగా ప్రదర్శన ఇచ్చారు. ఫైనల్‌లో పులిమడుగు జట్టు విజయం సాధించగా, భీమారం జట్టు రణరబ్‌గా నిలిచింది. విజేతలకు ప్రైజ్ మనీని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఆసిఫాబాద్ అసెంబ్లీ అజ్మీరాత్మరాం నాయక్ గారితో పాటు గోలేటి కైరిగూడ సర్పంచ్ అజ్మీర సంధ్యారాణి గారు, ఉప సర్పంచ్ సునీత శంకర్ అందించారు. మొదటి బహుమతి ?21,000, రెండో బహుమతి ?11,000 గా ప్రకటించబడింది.

# ఎన్నికల పోలీస్ స్టేషన్ల జాబితాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో మున్సిపల్ కమీషనర్ సమావేశం

**మంచిర్యాల, 14, జనవరి, ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 60 ఎన్నికల పోలీస్ స్టేషన్ల జాబితాలపై బుధవారం కమిషనర్ చాంబర్లో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో మున్సిపల్ కమీషనర్ కే.సంపత్ కుమార్ సమావేశమయ్యారు. రాజకీయ ప్రతినిధుల వెలిబుచ్చిన అభ్యంతరాలను సూచనలు, సలహాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి, రాష్ట్ర పురపాలక శాఖ సంచాలకుల అదే సాల మేరకు మున్సిపల్ సాధారణ ఎన్నికలు-2025 కు నిర్వహణలో భాగంగా అంశాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు సంబంధించిన ముసాయిదాపై నేడు ఈ సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కే సంపత్ కుమార్ తో పాటు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ బి. సంపత్ కుమార్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ బి శ్యాంసుందర్ ఏదో రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

